# ఫోన్ చేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే

- గత రాత్రి భారీ వర్షంతో చాలా ప్రాంతాల్లో పేరుకుపోయిన బురద నీరు
- మున్సిపల్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- 41వ డివిజన్‌లో గంటలోపు కాలనీ మొత్తం శుభ్రం చేయించిన ఎమ్మెల్యే
- నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని ఆదేశం

**అనంతపురం ఆగస్టు 17 (ప్రభన్యూస్ ప్రతినిధి)** అనంత పురం నగరంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో... మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అప్రమత్తం చేశారు. భారీ వర్షానికి పలు కాలనీలో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగిపొరిలింది. కొన్ని చోట్ల బురద పేరుకుపోయింది. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి మున్సిపల్ సిబ్బందిని కాలనీలకు పంపించారు. కొన్ని కాలనీల వాసులు ఎమ్మెల్యేకి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దీంతో గంట లోపు కాలనీలు మొత్తం శుభ్రం చేయించారు. మూడు రోజులపాటు వర్ష సూచన ఉండటంతో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎక్కడైనా చెట్లు కూలిపోయినా లేదా విద్యుత్ పోల్స్ దెబ్బతిన్నా వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీల్లో ఎక్కడ చెత్త పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తనకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



మురుగు నీటిని తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

## మాన్యువల్ స్కావెంజర్స్ , ఇన్-శానిటరీ లెట్రీన్స్ వివరములపై సర్వే

**అనంతపురం విద్య, ఆగస్టు 17, (ప్రభన్యూస్) :** అనంతపురము జిల్లా వాసులకు తెలియజేయడమేమనగా, గౌరవ సుప్రీం కోర్ట్, న్యూ ఢిల్లి మరియు ప్రభుత్వం వారి ఆదేశాను సారం జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ మరియు ఇన్-సానిటరి లెట్రిన్స్ వివరములపై సర్వే జరుగుతున్నదని, కావున జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ మరియు ఇన్-సానిటరి లెట్రిన్స్ వున్నచో తదుపరి చర్య చేపట్టుటకు గాను సంబంధిత మున్సిపాలిటి/మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు 21.08.2024 వ తేదిలోపు వివరములను తెలుపవలసి నదిగా శ్రీ యుత జిల్లా కలెక్టరు, అనంతపురము వారు తెలుపడమైనది.


## వరద ఆంజనేయస్వామికి చిరంజీవి అభిమానుల పూజలు

**అనంతపురం అర్బన్ ఆగస్టు 17 (ప్రభాన్యూస్)** పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం అనంతపురం శ్రీ వరద ఆంజనేయ స్వామి దేవాలయంలో అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రావణ స్వామి నాయుడు రాష్ట్ర అధ్యక్షులు భవాని రవి కుమార్ మేరకు రామ్ చరణ్ ఫాన్స్ అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ల ఆధ్వర్యంలో వరదాంజనేయ స్వామికు పుష్పాలు పత్ర ఆకులు సమర్పించి ఆలయ అర్చకుల చేత ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించుకొని మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంగడి వెంకట చలపతి చిరంజీవి సేన అధ్యక్షుడు లక్ష్మీప్రసాద్, శామీర్ గోపాల్, సీనియర్ చిరంజీవి జెకె రమేష్ ,శివారెడ్డి శేషాద్రి మెరుగు వెంకట శ్రీనివాసులు కృష్ణ లోకేష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు

# భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజలు



శ్రీనివాసునికి అభిషేకాలు చేస్తున్న భక్తులు



నవగ్రహ పూజల్లో పాల్గొన్న మహిళ భక్తులు

**అనంతపురం కల్చరల్, ఆగష్టు 17, (ప్రభన్యూస్):** శ్రావణమాసపు శనివారమును పురస్కరించుకొని అనంతపురం నగర శివారు లోని శివ బాలయోగి ఆశ్రమంలో విశేష పూజలు నిర్వ హించారు. ఆలయంలోని శ్రీదేవి భూదేవి స హిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూరు లకు భక్తులసే అభిషేక పూజలు, లడ్డు పడి పూజ నిర్వహిం చారు. శనిత్రయోదశిని పురస్క రించు కొని భక్తుల స్వహస్తాలతో నవగ్రహాలకు పంచామృత అభిషేక ములు, తైలాభిషేకములు, నవధాన్యాలతో అభిషేకాలు నిర్వహించారు. కార్య క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు ఆలయ కమిటీ అధ్యక్షుడు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షుడు రత్నగిరి దేవరాజు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుమ్మేసిన వర్షం

**అనంతపురం, ఆగస్టు 17 (ప్రభన్యూస్‌బ్యూరో)** చాలా కాలం తర్వాత అనంతపురం జిల్లాలో వర్షాలు దంచి కొట్టాయి. రైతాంగం వేరుశనగ విత్తనం విత్తిన తర్వాత సరైన వర్షాలు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతుకు కాస్త ఊరట లభించింది. ఇప్పటికే భూగర్భ జలాలు ఇంకిపోయి బత్తాయి, బొప్పాయి, దానిమ్మ తదితర పండ్లతోటలకు తీవ్రం నష్టం వాటిల్లింది. ఖరీఫ్ కష్టాలు తప్పవని ఆందోళన చెందుతున్న రైతుకు కొంతమేరకు ఊరట కలిగింది. జిల్లాలో శనివారం నమోదైన వర్షపాత వివరాల మేరకు అత్యధికంగా పుట్లూరు మండలంలో 138.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దీంతో సమీపంలో ఉన్న కుంటలు వాగులు, వంకలు పొర్లాయి. నీటిపారుదల శాఖ అధికారులు వర్షం నీటిని నిల్వ చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. జిల్లాలో నమోదైన వర్షపాత వివరాలు పరిశీలిస్తే.. ఆత్మకూరు 88.2 బుక్కరాయ సముద్రం 88 రాప్తాడు 86.4 సింగనమల 85.4 యాడికి 82 కళ్యాణదుర్గం 75.4 నార్పల 70.8 పామిడి 69.4 సెట్టూరు 68.2 ఉరవకొండ 65.8 వజ్రకరూరు 64.4 కంబదూరు 64.2 గుత్తి 60.6 తాడిపత్రి 58.4 ఎల్లనూరు బ్రహ్మసముద్రం 53.2 విడపనకల్లు 47.4 గార్లదిన్నె 47.4 అనంతపురం 45 కుందుర్పి 43.6 డి హీరేహాల్ 43 బొమ్మనహాల్ 40 పెద్దపప్పూరు 35.4 కూడేరు 26.4 గుంతకల్లు 26.2 రాయదుర్గం 20.2 బెలుగుప్ప 17.8, గుమ్మగట్ట 16.4 కనేకల్లు 10.2 పెద్దవడుగూరు లో 5.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. కేవలం ఒకటి రెండు మండలాలు మినహా మిగిలిన వాటిలో వర్షపాతం ఆశాజ నకంగా కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లో చెక్ డ్యాములు నిండి పోయాయి. రోడ్డుకు అడ్డంగా నీళ్లు రావడంతో కొన్నిచోట్ల వాహనదారులు చాలా జాగ్రత్తగా తమ వాహనాలను ముందుకు పోనిచ్చారు. ఇదే విధమైన వర్షాలు కురిస్తే చెరువుల్లోకి నీరు వచ్చే అవకాశం ఉందని పలు రైతులకు తెలిపారు.

## మాన్యువల్ స్కావెంజేర్ల జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

**అనంతపురం విద్య, ఆగస్టు 17, (ప్రభన్యూస్) :** మాన్యువల్ స్కావెంజేర్ల జిల్లా సర్వే కమిటి ఏర్పా టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అనంతపురము జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐఏఎస్., ప్రకటన విడుదల చేసారు. మాన్యువల్ స్కావెంజేర్ల జిల్లా సర్వేకమిటి ఏర్పాటుక ు మొత్తం నలుగురు సభ్యులు ఉంటారని, వారిలో మాన్యువల్ స్కావెంజేర్స్ లేదా పారిశుద్ధ్య కార్మికుల కొరకు పని చేసే స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవోస్)ల ప్రతినిధులు ఇద్దరు , మాన్యువల్ స్కావెంజేర్స్ లేదా పారిశుద్ధ్య కార్మికుల సంఘంలో ఇద్దరు ఉంటారు వారిలో ఒకరు మహిళా సభ్యులు గా ఉంటారు, ఆసక్తి గలవారు తమ పూర్తి వివరాలతో ఈ నెల 21 వ తేది లోపల జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ మరియు సాధి కారత కార్యాలయం, దామోదరం సంజీ వయ్య భవనం, అనంతపురము నందు దర ఖాస్తులు అందించాలని జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ , సాధికారత అధికారి, అనంతపురము వారు తెలియచేయుచున్నారు.

## కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న వైద్య అధికారులు

**అనంతపురం ప్రతినిధి ఆగష్టు 17 (ప్రభ న్యూస్)** వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి కిరాతకంగా హత్య చేసిన ఘటనను ఖండిస్తూ ఇలాంటి ఆకృ త్యాలు జరగ కుండా ప్రతి ఒక్కరూ మేల్కొనా లని సూచిస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా పాత ఊరు లోని సిడి ఆసుపత్రి వైద్యాధికారులు వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి పాత ఊరు లోని గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. సిడి ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ నవీన్ డాక్టర్ ప్రమోద్ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు. నర్సింగ్ సూపరింటెంట్ లక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**కొంతమంది తమను బెదిరిస్తూ, చర్చి ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారంటూ అనంతపురం నగర నడిబొడ్డున రామ చంద్ర నగర్ లో ఉన్న జోహషమా చర్చి నిర్వాహకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి వినతిపత్రం సమర్పించారు.(అనంతపురం ప్రభ న్యూస్ బ్యూరో)**

## చిరుద్యోగుల్లో దడ

**అనంతపురం ఆగష్టు 17 ( ప్రభ న్యూస్ బ్యూరో)** గత ప్రభుత్వం చిరు ఉద్యోగులు అడగకనే జీతాలు రెట్టింపు చేసి వారు గౌరవ ప్రదంగా జీవించే ఏర్పాటుచేసింది.ఆవిషయా లను నేడు గుర్తుకు తెచ్చుకొని ఆవేదన చెందుతు న్నారు. ఉద్యోగాలను తొలగించడమే కాకుండా భౌతికమైన దాడులు మహిళా ఉద్యోగులను అవమానాలు గురి చేస్తున్నారు. ఒక నియోజక వర్గంలో ఇష్టానుసారంగా తొలగింపు ప్రక్రియ మీద నాయకులు రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. మరో నియోజక వర్గంలో కొన్ని పోస్టులను పైసలకు కొమ్ముకు న్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ తతంగమంతా కూటమి పార్టీలైన టిడిపి,బిజెపి,జనసేన నాయ కులు, కార్యకర్తలు వారి స్థానాలలో వేలాది రూపాయలు వసూలు చేసుకుని తమ వారిని నియ మించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి. వీరితో పాటు స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా భయం భయంగా బ్రతికే పరిస్థితులు దాపురించాయి. ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ, రాజకీయ మరకలు అంటించి తొలగిస్తున్నారని వాపోతున్నారు. దీంతో పాటు కూటమి ప్రభుత్వం మరో ప్రమాదానికి కూడా తెర లేపింది.ఆరోగ్యశ్రీ స్థానంలో బీమా విధానాన్నితీసుకురావాలని చూస్తున్నది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో పనిచేస్తున్న 2600 మంది ఆరోగ్య మిత్ర ఇతర సేవలను చేస్తున్న వారిని తొలగించడానికి కంకణం పట్టుకున్నారన్న ఆవేదన ఉద్యోగ సంఘాల నుంచి వ్యక్తం అవుతుంది .వీరంద రూ డిగ్రీ,పీజీ, బీఎస్సీ నర్సింగ్, బీఫార్మసీ, వంటి ఉన్నత చదువులు చదివి సుమారు20ఏళ్లుగా పనిచేస్తు న్నారు,వీరందరి నీబీమాసంస్థ క్రిందికి తీసుకువస్తే, ఆసంస్థ తమ లాభాల కోసం వీరందరినీ తొలగించే ప్రమాదం ఉందని చెబుతున్నారు. వీరిని ప్రభుత్వపరంగా కొనసాగిస్తే తప్ప ఉద్యోగ భద్రత ఉండదు. ఈ విధానాలన్నీ చిరు ఉద్యో గుల ఉసురుతీయడానికే అని వాపోతు న్నారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అను గుణంగా ముఖ్య మంత్రి చంద్రబా బు పనిచే స్తారని చెబుతున్నారు. ఈ నేపథం లో మరోసారి పోరాటాలకు సిద్ధమవు తున్నారు. గతంలో ఇస్తున్న 6వేలజీ తాన్ని కొంత మందికి 10,600 మరికొంత మందికి 15000 వరకు ఇస్తున్న సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం చిరు పట్ల ఉదారత చూపాలని పలువురు కోరుతు న్నారు. లేకపోతే తమ ఉద్యోగా లను కాపాడుకోవడానికి రోడ్డు ఎక్కాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **28.08.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511131 | కె.ముత్యాలప్ప | తండ్రి కె.తిప్పేస్వామి | 18 1 353, వేణుగోపాల నగర్, అనంతపురము, అనంతపురము, ఆంధ్రప్రదేశ్ 515001 | 16/04/2024 | 206827.88 |
| జూబ్లీహిల్స్ | 103942511141 | కె.ముత్యాలప్ప | తండ్రి కె.తిప్పేస్వామి | 18 1 353, వేణుగోపాల నగర్, అనంతపురము, అనంతపురము, ఆంధ్రప్రదేశ్ 515001 | 16/04/2024 | 792688.00 |
| జూబ్లీహిల్స్ | 103942511132 | యన్నం బి రెడ్డి | తండ్రి యన్నం | 1-21ఎ, పి.యాలేరు,పడమటియాలేరు ఆత్మకూరు మండలము, అనంతపురము, ఆంధ్రప్రదేశ్ - 515751 | 16/04/2024 | 2146400.00 |

**వేలం తేది : 28.08.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్